సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
మంగళవారం 23 ఏప్రిల్ 2024
పేజీలు : 9

# సోమవారం నాడు పదకొండు నామినేషన్లు

## వివరాలు వెల్లడించిన రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గ స్థానానికి సోమవారం పదకొండు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. ఇప్పటికే నామినేషన్లు వేసిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా తోట్ల రాఘవేందర్, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ తరపున అభ్యర్థిగా మహమ్మద్ సలీం, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌లు సోమవారం రెండవ సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారని తెలిపారు. వీరితో పాటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రజా ఎక్తా పార్టీ అభ్యర్థిగా సానెమ్ రాజ్ గౌడ్, ఆల్ ఇండియా మజ్లీస్-ఇ-ఇంక్విలాబ్-ఇ-మిలాత్ పార్టీ (ఏఐఎంఐఎం) అభ్యర్థిగా మహ్మద్ అబ్దుల్ ఖావీ అబ్బాసీ, స్వతంత్ర అభ్యర్థిగా జి.మల్లేషం గౌడ్, స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ అఫ్సర్ ఖుద్దుస్, స్వతంత్ర అభ్యర్థిగా ఖడ్గేకార్ శ్రీనివాస్, స్వతంత్ర అభ్యర్థిగా ఇస్లావత్ పాండు నాయక్, స్వతంత్ర అభ్యర్థిగా అమీర్ సాజిద్ ఒక్కొ సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి సోమమారం నాటికి మొత్తం 23 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి కె.శశాంక తెలిపారు.

# నేడు కాసాని నామినేషన్

- హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు
- పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన పార్టీ సీనియర్ నాయకుడు కాసాని వీరేష్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22) ః చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ నేడు తన నామినేషన్ ధాఖలు చేయనున్నారు. రాజేంద్రనగర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారికి కాసాని తన నామినేషన్‌ను అందించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నియోకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరవుతారని ఆ పార్టీ సినియర్ నాయకులు కాసాని వీరేష్ తెలిపారు. సబ్బండ వర్గాల ఆప్త మిత్రుడు, అన్ని వేళల్లో అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ దాఖాలకు మద్దతు తెలిపేందుకు అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని వీరేష్ పిలుపునిచ్చారు. ఈ ఉదయం 10ః00 గంటల వరకు రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకోవాలని ఆయన కోరారు.

# సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

4లో



ప్రజలకు ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక పిలుపు

## కొండా అండ, మోడీ గ్యారెంటీ

# చేవెళ్లలో బీజేపీ విజయం... ఏకపక్షం





- విశ్వేశ్వర్‌రెడ్డి నామినేషన్‌కు హాజరైన పీయూష్ గోయెల్ ధీమా
- భారీ జనసందోహం మధ్య నామినేషన్ వేసిన కొండా
- పెద్ద ఎత్తున హాజరైన బీజేపీ నాయకులు, కార్యకర్తలు
- మూడోసారి మోడీ ప్రధాని కావడం ఎప్పుడో ఫిక్స్ అయింది
- గల్లీలో ఎవ్వరైనా ఉండొచ్చు... ఢిల్లీలో మాత్రం మళ్లీ బీజేపీయే
- నేను మీ బిడ్డను, ఎల్లవేళల్లో మీ మధ్యలో ఉండే వాడిని
- మీరంతా ఆశీర్వదిస్తే... చేవెళ్ల సీటును మోడీకి కానుకగా ఇద్దాం
- చేవెళ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి
- బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి

రంగారెడ్డి జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్ 22)ః నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధానమంత్రి కావడం ఖాయమని, అది ఎప్పుడో ఫిక్స్ అయిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మాజీమంత్రి పీయూష్ గోయెల్ అన్నారు. సోమవారం చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా పరిధిలోని రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరైన ఆయన చేవెళ్లకు కొండ అండ, మోడీ అందించే గ్యారెంటీలు తోడవుతుండడంతో ఇక చేవెళ్లలో బీజేపీ విజయం పూర్తిగా ఏక పక్షమేనని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు, పీయూష్ గోయల్, బీజేపీ రాజ్యసభ సభ్యులు, ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్‌లతో కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ దాఖాలు చేశారు. ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన జన సందోహంతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో నామినేషన్ కార్యక్రమం అట్ట హాసంగా సాగింది. అనంతరం గోయల్ మాట్లాడుతూ... ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును మార్చేవి అన్నారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎదురులేదన్నారు. ప్రతిపక్షాలు తమ తమ సిద్ధాంతాలను పక్కన పెట్టి ఇండియా కూటమి పేరుతో ఏక మయ్యాయన్నారు. అయితే ఆ కూటమిలోని పార్టీల కు ఒకరంటే మరొకరికి పడదని ఆయన ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కేరళకు వెళ్లి విజయన్ ను, బెంగాల్‌కు వెళ్లి మమతా బెనర్జీని విమర్శించడం ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. ఇక దేశం లోని నిరుపేదలు, మహిళలు, వృద్ధులు, యువత సహా అన్ని వర్గాల ప్రజల కోసం మోదీ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. మోదీ అనుసరించిన సమర్థవంతమైన విధానాలతో భారతదేశంలో పేదరి కం తగ్గిందని ఆయన చెప్పారు. 2030 నాటికి భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించ

మిగతా 4లో





## అందరికీ ఆరు గ్యారంటీలు..

# అందించే బాధ్యత నాదే

- చేవెళ్ళ అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షేమమే నా లక్ష్యం
- కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి హామీ
- తాండూరు, పరిగి నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం
- దోమలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న టీఆర్ఆర్

తాండూరు/దోమ, మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్ 22) ః చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలోని అర్హుడైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలను తీసుకువచ్చేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన తాండూరు, పరిగి నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలోనే దోమ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన ప్రాంతంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందేదాకా తాను నిద్రపోనని తెలిపారు.తమ చేవెళ్ల పార్లమెంట్ ప్రాంతం నుంచి రైతులు నిత్యం హైదరాబాద్ నగరానికి కూరగాయలు, పూవ్వుల నుంచి సాఫ్ట్ వేర్ దాకా ఎగుమతి చేస్తుందని చెప్పారు. హైదరాబాద్ మహానగర వంటింట్ల కూరగాయలు, కూరలు మనయేనని, దేవునింట్ల పూవ్వులు తమవేనని, కంప్యూటర్లలో సాఫ్ట్‌వేర్ కూడా మనవేనని అన్నారు.తాను ఎంత అదృష్టవంతున్ని అయితే ఇంత గొప్ప నియోజకవర్గానికి ఎంపీని అవుతానని గుర్తు చేశారు. అయితే, ఈ అదృష్టం చేవెళ్ళ ప్రజలు ఇచ్చిన అవకాశమని అదే అదృష్టం ప్రతి చేవెళ్ళ బిడ్డ కళ్ళల్ల చూసే దాకా తాను ప్రజాక్షేత్రంలో ఉంటానని వివరించారు. చేవెళ్ళ ప్రజలకు అందుబాటులో లేని నాయకుడితో తనకు ఏమాత్రం పోటీ కాదని ఆయన పేర్కొన్నారు. బీజేపీ హయాంలో కేవలం ఒకరిద్దరు పెట్టుబడిదారులు

మిగతా 4లో

# చేవెళ్ల ప్రజలకు తుదిశ్వాస వరకు సేవ చేస్తా

## -మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి -ఘనంగా ఇంద్రారెడ్డి వర్థంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) ః పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల ప్రాంత ప్రజలకు తుదిశ్వాస వరకు సేవ చేస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. దివంగత నేత మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధిపై పూలు వేసి కుటుంబ సభ్యులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కోడళ్లు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పలువురు నాయకులతో కలిసి సబితారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇంద్రారెడ్డి మరణించి గత 24సంవత్సరాలు అయిన ప్రజల్లో ఇప్పటికి చరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. ఇంద్రారెడ్డిపై చూపించిన ప్రజల ఆధరబిమానలే తమకు కొండంతా బలన్ని ఇస్తుందన్నారు. తమ కుటుంబంపై చేవెళ్ల ప్రాంతం ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఎప్పటికి మర్చిపోలేమన్నారు. పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చారని గుర్తు చేశారు. ఇంద్రారెడిడ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈప్రాంత అభివృద్ధితో పాటు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు చేవెళ్ల మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, జడ్పీవైస్ చైర్మెన్ విజయ్‌కుమార్, టీఆర్‌ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, చేవెళ్ల మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఎంపీటీసీ సత్యనారాయణచారి, సీనియర్ నాయకులు అనంత్‌రెడ్డి, చిగుర్లపల్లి రమేశ్, కృష్ణ, సామ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఎం.యాదగిరి, వనం మహేందర్‌రెడ్డి, నారాయణ, నాగుల్‌రెడ్డి, గిరిదర్‌రెడ్డి, వెంకటేశ్‌ముదిరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సుభాష్‌గౌడ్, మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆయా గ్రామాల మాజీసర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, చేవెళ్ల, మహేశ్వరం, వికారాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, శంషాబాద్, తాండూర్ తదితర మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## మాడ్గులలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌డిఏ జిల్లా అధికారిణి శ్రీలత హాజరై ఇంచార్జ్ ఎంపిడిఓ సరస్వతి, మండల వ్యవసాయాధికారి కె. గౌతమ్, డిపిఎం నర్సింహ్మా, ఏఇఓ రాజేష్ ఏపిఎమ్ నర్సింహ్మా, ఏపిఓ నర్సింగ్, కమిటి సభ్యులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యాసంగి సీజన్‌లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి తెచ్చే ధాన్యంలో తేమశాతం 17కంటే మించకుండ, తాలు లేకుండా తేవాలని, క్వింటాల్ ఏ గ్రేడు ధాన్యంకు 2203 రూపాయలు , సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు 2183 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం విక్రయానికి తెచ్చే రైతులు తమవెంట పట్టాదారు పాస్‌బుక్కు జిరాక్స్‌తో పాటు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్కు జిరాక్స్‌లు తేవాలని డిఆర్‌డాఏ జిల్లా అధికారిణి శ్రీలత కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసిలు మల్లేష్, రాములు, యాదయ్య, కమిటి సభ్యులు అలివేలు, మంగమ్మ, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వర స్వామి దేవాలయం పున ఃప్రతిష్ఠాపన



కందుకూరు, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 22): కందుకూరు మండలం లేమూర్‌లో 1500 సంవత్సరాల పురాతన దేవాలయం తిరిగి పునఃప్రతిష్టాపన కార్యక్రమం పురోహితుల వేద మంత్రాలతో వైభంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో భాగంగా సోమవారం ద్వజస్థభం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ద్వారా దేవాలయం వద్దకు తీసుకవచ్చారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు కోర్పోలు రామ్ ప్రతాప్‌రెడ్డి, ఎలుక నరేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, గూడూరు కొండల్‌రెడ్డి, రాణప్రతాప్‌రెడ్డి, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్‌పి రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఈనెల 24న మాడ్గుల మండలం నాగిల్ల, కొల్కులపల్లి, మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి తెలిపారు. బిఆర్‌ఎస్ కల్వకుర్తి నియోజకవర్గ అధినేత, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టే ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మాజీ సర్పంచ్‌లు కసిరెడ్డి యాదిరెడ్డి, గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి, గౌరవరం విష్ణువర్ధన్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఏమిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు పేదల కష్టాలు, సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగివుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో ఆయనకు గతంలో ఏ పార్టీ అభ్యర్థికి రాని మెజార్టీ దక్కడం ఖాయమన్నారు. బిఆర్‌ఎస్ అధినేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో గులాభి జెండా పట్టుకున్న ఆర్‌ఎస్‌పికి రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్‌ఎస్ శ్రేణులతో పాటు ఆయన సేవా నిరతిని గుర్తించిన వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన బహుజనులు, మేధావులు, యువకులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించనున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 24న మాడ్గుల మండలంలోని నాగిల్లలో రాత్రి 7గంటలకు, కొల్కులపల్లిలో 8 గంటలకు అదే విధంగా మాడ్గుల మండల కేంద్రంలో రాత్రి 9గంటలకు బిఆర్‌ఎస్ రోడ్ షో కార్యక్రమం ఉంటుందని ఏమిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. వివరాలు వెల్లడించిన సమయంలో ఏమిరెడ్డి వెంట బిఆర్‌ఎస్ నాయకులు భట్టు ధర్మారెడ్డి, కొప్పుల వెంకటయ్యగౌడ్, పాలకూర్ల రాజుగౌడ్, పంజుగుల సుధీర్‌గౌడ్, ఉడుతల యాదయ్యగౌడ్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి 24వ వర్ధంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): కీర్తిశేషులు స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి 24వ వర్ధంతి. మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భర్త పటోళ్ల ఇంద్రారెడ్డి 24 వర్ధంతి సందర్భంగా కౌకుంట్ల గ్రామంలోని సమాధి వద్ద సబితా ఇంద్రారెడ్డి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి తో పాటు మీర్పెట్లోని జిల్లెల్ల గూడ వెంకటేశ్వర స్వామి టెంపుల్ డైరెక్టర్ మాదారి రమేష్, గ్రంథాలయ డైరెక్టర్ పంతంగి మాధవి, జిల్లా విజయకుమార్, దాస్, కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

## కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): కడ్తాల మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు గత మూడు రోజుల నుండి కొనసాగుతున్నాయి. అంగడిమఠం భువనేశ్వర్‌స్వామి, జ్ఞానేశ్వర్ శాస్త్రీ, హరీష్ స్వామిల మంత్రోచ్చరణల మధ్య ఆలయ ధర్మకర్త పోకల రాజమణి బసవరాజ్ దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకల్లో కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు హాజరయ్యారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మహాబలిహరణ,పూర్ణాహుతి, కుంబాభిషేకం కార్యక్రమాలతో పాటు సీతారామచంద్రస్వామి కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు లక్ష్మినర్సింహ్మారెడ్డి స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోకల రాజమణి బసవరాజ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్న బసవరాజ్ దంపతులను అఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరునగరి వేణుగోపాల్, నాయకులు గూడూరు దామోదర్‌రెడ్డి, మిరియాణం ప్రేమ్‌కుమార్, బాచిరెడ్డి మోహన్‌రెడ్డి, గూడూరు సాయిరెడ్డి, బాచిరెడ్డి వెంకటరెడ్డి, గూడూరు శేఖర్‌రెడ్డి, ఎర్రోళ్ల రాఘవేందర్, సిలివేరు నారాయణ, కృష్ణయ్య, కరుణాకర్, అంజయ్య, శ్రీధర్, పోకల సంతోష్ ,పోకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అవినీతి - ఫోన్ ట్యాపింగ్‌లపై

# ఈటెల ఎందుకు మాట్లాడుత లేడు?

● బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ పార్టీని తాకట్టు పెట్టారు ● పడి పోతున్న నన్ను నిల బెట్టింది మల్కాజిగిరి ప్రజలే
● ఇపుడు మన సర్కార్ వచ్చింది అభివృద్ధి చెసుకుందాం ● మోదీ ఇచ్చిన హామీలు ఏం అమలు చేశారో ఈటెల చెప్పాలి
● పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని పిలుపు ● మేడ్చల్ జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి




వేధికపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి అభ్యర్థి సునితా రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)ః
కేసీఆర్ అవినీతి పై ఫోన్ ట్యాపింగ్ లపై ఈటెల ఎందుకు మాట్లాడుత లేదని, బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ పార్టీని మోదీ దగ్గర తాకట్టు పెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన కామెంట్ చేశారు. తెలంగాణలో ఐదు బీజేపీ సీట్లుగెలిపించేందుకు కేసీఆర్ డమ్మీఅభ్యర్థులను రంగంలోకి దింపారనిఆరోపించారు. సోమవారం సాయంత్రంశామీర్ పేట మండలంలోని అంతాయిపల్లిలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల జన జాతర సభలో సీఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందం చేసున్నారని, రాష్ట్రంలో 5 ఎంపి స్థానాల్లో బీజేపీని గెలిపిస్తానని మోడితో కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ బలంగా ఉన్న చోట బీజేపీకిబీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. ఇన్నాళ్లు తనను గుండెల్లో పెట్టుకున్న హుజారాబాద్ ప్రజలు ఇప్పుడు ఈటల రాజేందర్ ను ఎందుకు ఓడించారోచెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్,కేటీఆర్ అవినీతిపై విచారణ జరుపాలని,కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను ఎందుకుకోరలేదని ప్రశ్నించారు. మోడీ ఇచ్చిన హామీల పైబహిరంగ చర్చకు సిద్ధమా..? అని నీవుసిద్దమైతే.. మైనంపల్లిని పంపిస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, మోదీ తోడు దొంగలేనని, బీఆర్ఎస్ కు ఓటేసిన బీజేపీకి వేసినట్టేనన్నారు.



**కొడంగల్ నన్ను ఓడిస్తే...**

కొడంగల్ లోఓడిస్తే.. 2019 ఎన్నికల్లో మల్కాజిగిరి ప్రజలు తనను కడుపులో పెట్టుకొని ఎంపీగా గెలిపించి తనను ఢిల్లీకిపంపించారని గుర్తుచేశారు. రాజకీయాల్లో పడిపోతున్న తనకు కేసీఆర్ తో పోరాడెంత బలం ఇచ్చింది మల్కాజిగిరి ప్రజలు, కార్యకర్తలేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ ఎంపీగా చేసిన పోరాటంతోనే తాను అధిష్టానాన్ని ఆకర్షించి పీసీసీ చీఫ్ , సీఎం అయ్యానని గుర్తుచేశారు.మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్నిమార్చిపోనన్నారు. బీఆర్ఎస్ ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యంగా చేసిందని,ఇక్కడ అభివృద్ధి లేనందునే.. కోకాపేటలో ఎకరానికి రూ.100 కోట్లు పెరిగినట్లు ఇక్కడ భూముల రేటు పెరగలేదన్నారు.పదేళ్లలోబీఆర్ఎస్సర్కార్ ఇచ్చిన ఇలెన్ని అని సీఎం ప్రశ్నించారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఢిల్లీకి పంపిచారని, ఆనాడు ఎన్నో సమస్యలపై పోరాటం చేసినట్లు గుర్తు చేశారు.అభివృద్ధి విషయంలో గత బీఆర్ఎస్ సర్కార్ సహకరించలేదన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది. అభివృద్ధి చేసుకుందామన్నారు.

**పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలి ః సీఎం రేవంత్**

ఈ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ తరపున ఎన్నికైన ఎమ్మెల్యేలు లేరని, ఇక్కడి ప్రజల తరపున ప్రభుత్వాన్ని ఏదైనా అడిగేందుకు ప్రజాప్రతినిధి లేనందున అభివృద్ధి కోసం ఇబ్బందులు తలేత్తు తాయన్నారు. ఈ ఎన్నికల్లో అయినా మల్కాజిగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ అక్రమ కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని,సానుభూతితో ఈటల రాజేందర్ నుబీజేపీ తరపున హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలిపిస్తే కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని అని ప్రశ్నించారు. కనీసం హోంమంత్రి అమిత్ షాతో చెప్పి కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించలేదన్నారు. కేసీఆర్ తిడుతున్న ఈటల రాజేందర్, తన కోడుకు కేటీఆర్ ను ఎందుకు తిట్టడంలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

**మోదీ ఇచ్చిన హామీలు ఏం అమలు చేశారో ఈటెల చెప్పాలి**

పదేళ్లలో ప్రధానీ మోడి తెలంగాణఅభివృద్ధికి చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. అకలి ఇండెక్స్ లో 125దేశాల్లో 11వ స్థానంలో ఉందని ...

సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఇదినరేంద్ర మోదీ పాలనకు నిదర్శమనిమండిపడ్డారు. ఆయన రైతు వ్యతిరేకచట్టాలు తెస్తే.. అవి రద్దయ్యే వరకుకాంగ్రెస్ పోరాటం చేసిందని గుర్తుచేశారు. ప్రధాని మోడీ క్షమాపణలుచెప్పేలా రైతులు సుదీర్ఘ పోరాటంచేశారని అన్నారు. ప్రధాని ఓటమిభయంతోనే మతాల మధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడుతున్నారని సీఎంమండిపడ్డారు. హిందువుల ఆస్తులు ముస్లీంలకు పంచి పెడుతామని మోడి తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.దేశాన్ని మత సమరస్యానికి చిహ్నంగా ఉండేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.మతాలు, భాషల మధ్య చిచ్చు పెట్టి బీజేపీ గెలవాలని చూస్తోందని, దేవుడి పేరు మీదు రాజకీయ చేసే వారిని పొలిమేర వరకు తరిమి కొట్టాలని రేవంత్ రెడి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్ చార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లిహన్మంతరావు, సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, జిల్లా ప్రెసిడెంట్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకట్ రెడ్డి, నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్, బండి రమేష్, కోలాన్ హన్మంత్ రెడ్డి, మందముల పరమేశ్వర్ రెడ్డి, నక్కా ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి శోభ యాత్రలో డిజేలకు అనుమతి లేదు

● ప్రశాంత వాతావరణలో హనుమాన్ జయంతిని జరుపుకోవాలి ● జిల్లా ఎస్పీ ఎన్. కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 22)ః జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున హనుమాన్ జయంతి శోభ యాత్రలో డిజేలు, పెద్దపెద్ద సౌండ్స్ బాక్స్‌లకు అనుమతి లేదని జిల్లా ఎస్పి ఎన్.కోటి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో హనుమాన్ శోభ యాత్ర నిర్వాహకులు, డిజేలు మరియు సౌండ్ బాక్స్ యజమానులు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు. జిల్లాలో ప్రజలందరూ హనుమా న్ జయంతి శోభ యాత్ర ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో శాంతియు తంగా జరుపుకోవాలన్నారు. శోభ యాత్ర నిర్వహించే సమయంలో ప్రజలంతా పోలీస్ వారికి పూర్తి సహకారం అందించాలన్నారు. శోభయాత్ర సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం మరియు జిల్లాలో శోభ యాత్రను కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. శోభ యాత్ర సమయం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు గాని డైల్ 100 కి గాని తెలియజేయాలన్నారు.

## జిల్లాలో ఓటర్లకు అవగాహన కల్పించాలి

● స్వీప్ నోడల్ అధికారి మరియు డిఆర్డీఏ సాంబ శివరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఓటింగ్ శాతం తక్కువైనా నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కళా జాత బృందాలు స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించాలని స్వీప్ నోడల్ అధికారి మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాంబ శివరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పరిధిలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాల సహాయంతో జిల్లాలో గల అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో స్వీప్ సిబ్బంది సమన్వయంతో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కళాజాత బృందాలు అన్ని అస్సెంబ్లీ నియోజకవర్గాల వారీగా గతంలో అత్యల్ప ఓటింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో గల స్వయం సహాయక సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది మరియు ఇతర అన్ని డిపార్ట్మెంట్ల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తమ యొక్క సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా జిల్లాలో ఓటింగ్ శాతం పెంపుదల యొక్క ఆవశ్యకతను వివిధ రూపాలలో తెలియపరచినారు. ఇట్టి సాంస్కృతిక కార్యక్రమాలు, సాంస్కృతిక సారధి కళాజాత బృందంచే కూకట్పల్లి అస్సెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల నిజాంపేట్, బాలానగర్ ప్రాంతాలలో నిర్వహించడం జరిగినది. మరియు ఖుత్బుల్లాపూర్ అస్సెంబ్లీ నియోజకవర్గానికి సంబందించి, సాంస్కృతిక సారధి కళాజాత బృందంచే డిప్యూటీ కమిషనర్ కార్యాలయము నందు వోటింగ్ శాతం పెంపుదల కొరకు అందరు బిఎల్వోఓ లతో ఓటింగ్ శాతం పెంపుదల కొరకు తీసుకొనవలసిన చర్యల గురించి చర్చించడం జరిగినది. మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి - స్వీప్ నోడల్ ఆఫీసర్ గారి అధ్వర్యంలో సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్, ఘట్కేసర్ విధ్యార్థిని విధ్యార్థునులకు ఓటు యొక్క ఆవశ్యకత మరియు ప్రతి యొక్క విధ్యార్థిని విధ్యార్థులు తమ వంతు భాధ్యతగా పోలింగ్‌లో పాల్గొని, జిల్లా యొక్క ఓటింగ్ శాతము పెంపొందించవలసిన ఆవశ్యకత గురించి వివరించినారు.



సూర్య
మంగళవారం 23 ఏప్రిల్ 2024







# చేవెళ్లలో బీజేపీ విజయం... ఏకపక్షం

**మొదటిపేజీ తరువాయి...** బోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2030 నాటికి దేశంలో పేదరికం అంతరించిపోనుందని గోయల్ అన్నారు.

**పెద్ద మనసుతో ఆశీర్వదించండి : విశ్వేశ్వర్ రెడ్డి**

మీ అంద రు ఆశీర్వదించి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మీ అందరి ఆశీస్సులతో విజయం సాధించి మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్న మోడీకి కానుకగా ఇద్దామని చెప్పారు. నియోజక వర్గంలోని ఏ మూలకు వెళ్లినా అన్ని వర్గాల ప్రజలు తన గెలుపులో భాగం కాబోతున్నామని చెబుతున్నారని ఆయన చెప్పారు. దేశం కోసం అహర్నిశలు పని చేస్తున్న నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేయడానికి చేవెళ్ల ప్రజలు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. తాను ఎంపీగా విజయం సాధించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులను తీసుకొచ్చి చేవెళ్లను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఆ అవకాశం తనకు కల్పించాలని విశ్వేశ్వర్‌రెడ్డి కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తమ స్వార్థపూర్తి రాజకీయాల కారణంగా తెలంగాణలో అమలు చేసేందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించిందని ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పేదలకు ఉపయోగపడే పథకాలు రాష్ట్రంలో అమలు కాకపోవడంతో ప్రజలు ఎంతో నష్టపోయారని విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఇక ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్కటంటే ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయిందని అన్నారు. నాలుగు నెలల పాలనలోనే పూర్తిగా విఫలమైన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు రవికుమార్ యాదవ్, అందెల శ్రీరాములు, వీరేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణుగోపాల్, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన ఆస్తులకు సంబంధించిన వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ అఫిడవిట్‌లో తాను, తన కుటుంబ సభ్యుల వద్ద రూ. 4568 కోట్ల ఆస్తులు ఉన్నట్లు ప్రకటించారు. ఇందులో అపోలో హాస్పిటల్స్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్, వీసీఆర్ ఇన్వెస్ట్‌మెంట్స్, సిటాడెల్ ఆర్‌సర్స్, కుంకుమ సొల్యూషన్స్ మరియు ఇతర కంపెనీలలో షేర్లు వంటి అతని మరియు అతని భార్య సంగీతా రెడ్డి ఆస్తులున్నట్లు పేర్కొన్నారు. ఇందులో చాలా వరకు చరాస్తులు. ఉన్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా... అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డికి దాదాపు రూ.1240 కోట్లు ఉండగా... అతని భార్య వద్ద 3208 రూ. కోట్లు, అతనిపై కొడుకు సుమారు రూ. 108 కోట్లకు పైగా ఆస్తులున్నట్లు తెలిపారు. వీరు మొత్తంగా రూ.11 కోట్ల విలువైన వజ్రా లు, బంగారం కలిగి ఉన్నారు. ఇవే కాకుండా... పుప్పాలగూడలో రెండు విల్లాలు, చేవెళ్ల, రాజేంద్రనగర్, చిత్తూరులలో వ్యవసాయ భూములు ఉన్నాయని పేర్కొన్నారు.







## విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం

**బీజేపీ మండల అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్**

శంకర్‌పల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయమని ఆ పార్టీ మం డల అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచా ర్జ్ వాసుదేవ్ అన్నారు. సోమవారం రోజున విశ్వే శ్వర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయానికి శంకర్‌పల్లి మండలం మరియు మున్సిపాలిటీ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మరి యు ప్రధాన మంత్రి మోడీ ప్రజలకు చేసిన పథకా లు మళ్లీ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడడానికి సహకరిస్తాయని అన్నారు. చేవెళ్ల పార్లమెంటు స్థానం కూడా కచ్చితంగా బీజేపీ విజయం సాధి స్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజే పీ మండలం మరియు మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సి–విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎన్నికల అధికారి శశాంక పిలుపు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 85 ఫిర్యాదులు రావడం జరిగినదని తెలుపుతూ వచ్చిన మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకే ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సి-విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందని అన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సివిజిల్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చు అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సివిజిల్ యాప్ సురక్షితమైనదనీ, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు. ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించ వచ్చని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజలు సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## కార్యాలయం ముందు కార్లు ఇలా... లోనికి వెళ్లేది ఎలా.?

- బడా బాబుల తీరుతో సామాన్యుల అవస్థలు
- కాసులపై ఉన్న శ్రద్ధ... కార్యాలయ పరిసరాలపై ఉండదా.?
- రెవెన్యూ అధికారుల తీరుపై మండి పడుతున్న ప్రజలు

కొందుర్గు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : మండల రెవెన్యూ కార్యాలయానికి అనునిత్యం వందల మంది ప్రజలు, అన్నదాతలు వస్తుంటారు... కానీ తహసీల్దార్ కార్యాలయం ముందే కార్లు ఇష్టారాజ్యంగా నిలుపితే ఎలా వెళ్ళాలని ప్రజలు మండి పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పనుల కోసం కార్యాలయానికి వస్తే గేటు ముందే అడ్డంగా కార్లు పెట్టడంతో రెవెన్యూ కార్యాలయంలోకి ఎలా వెళ్ళాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక వైపు పోలీస్టేషన్ రోడ్డు... మరో వైపు మండల రెవెన్యూ కార్యాలయం ఇలా రెండు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలంటేనే అనేక ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని మండల ప్రజలు అంటున్నారు. మండల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం గేటు ముందు కార్లు ఇష్టా రాజ్యంగా నిలుపుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. కాసులపై చూపిస్తున్న శ్రద్ధ కార్యాలయ పరిసర ప్రాంతాలపై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు మండి పడుతున్నారు. కార్యాలయానికి రిజిస్ట్రేషన్ల కోసం వచ్చేవారి కార్లను ప్రక్కకు



పెడుతుంటే ప్రైవేటు వ్యక్తుల కార్లు మాత్రం కార్యాలయం గేటు ముందే నిలుపుతుంటే అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు చర్యలు తీసుకుని సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అందరికీ ఆరు గ్యారంటీలు.. అందించే బాధ్యత నాదే

**మొదటిపేజీ తరువాయి...** మాత్రమే లబ్ది పొందినట్లు తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో తాను అభివృద్ధి, అందుబాటు వంటి నినాదాలతో బరిలో నిలిచానని ఈసారి పంచసూత్రాలతో ప్రజల ముందుకు వస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, అందుబాటు, విద్య, వైద్యం, సంక్షేమమని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి దాన్ని పేదలకు పంచడమే తన జెండా ఎజెండా అని స్పష్టం చేశారు. కావున ప్రజలు ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ అనసూయమ్మ, ఎంపిటిసి అనిత, జిల్లా గ్రంథాల డైరెక్టర్ యాదయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ జె.వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, శివకుమార్ రెడ్డి, యాదవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మొగులయ్య గౌడ్, దోమ మండల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టులో పక్కా 2 లక్షల రుణమాఫీ చేస్తాం..

**● బీజేపీ పాలనకు చరమగీతం పడాలి ● చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి**



రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎంపి రంజిత్ రెడ్డి

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 22)ః ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన హామీలను చేయకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చెయ్యమని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండలంలోని గొట్లపల్లి, ఇందుర్, తట్టేపల్లి గ్రామాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశమంటే అదాని, అంబాని సొత్తుగా మార్చేశారని, గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దె దించాలన్నారు. మోదీ ఇచ్చిన హామీలను విస్మరించి పాలన సాగించారని తెలిపారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతును నొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వారికి ప్రజలే గుణపాఠంచెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అరాచక పాలనకు ఓటుతో చరమ గీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో ఎంపీగా పని చేసిన సమయంలో చేవెళ్ల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. హస్తం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



పార్టీ జెండాలతో ఎంపి, ఎమ్మెల్యేలు



ప్రచారంలో ఎంపి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తనను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు..**

పార్లమెంట్ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా చేవెళ్ల కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని నివేదికలొస్తున్నాయని, దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై తనను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందన్నారు. వీటితోపాటు ఎన్నికల హామీలు అమలు పెద్దఎత్తున నిధులు అవసరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే తెలంగాణకు అవసరమైన నిధులు రాబట్టుకునే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం అందలేద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు గ్యారంటీ పథకాల ను అందజేస్తోందన్నారు. రాబోయే పార్టీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. మోదీ ఇచ్చిన హామీలను విస్మరించి పాలన సాగించారని తెలిపారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతును నొక్కు తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వారికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు.గతంలో ఎంపీగా పని చేసిన సమయంలో చేవెళ్ల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. హస్తం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడిన విధంగానే కార్యకర్తలు, నాయకులు రంజిత్ రెడ్డి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపి రంజిత్ రెడ్డి

# ఎంపీ ఎమ్మెల్యేను కలిసిన ఓబిసి కన్వీనర్ శ్రీమతి సునీత సంపత్ కుమార్

**● మర్యాదపూర్వకంగా కలిసిన సునీత**



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)ః కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్ర ఓబిసి కన్వీనర్ సునీత సంపత్ కుమార్ సోమవారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఇటీవలనే సునీత సంపత్ ఓబిసి కన్వీనర్‌గా నియామకం అయిన సంగతి తెలిసిందే. దీంతో ఎంపీ ఎమ్మెల్యే ఆమె కలసి ధన్యవాదాలు తెలిపి పూల మొక్కను అందజేశారు.

# ఓబీసీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్‌గా నియామకమైన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సునీతా సంపత్‌కు శుభాకాంక్షల వెల్లువ

**● ఘనంగా సత్కరించిన కో ఆప్షన్ సంఘం**

**జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు**



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 22)ః
టిపిసిసి రాష్ట్ర ఓబిసి డిపార్ట్‌మెంట్ కన్వీనర్‌గా సునితా సంపత్ నియామకమైన సందర్భంగా జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబ, యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సన్మానించా రు. వారితో పాటు మాజీ సర్పంచ్ బస్వరాజ్, మాజీ సర్పంచ్లు భోజిరెడ్డి, రాఘుపూర్ శ్రీనివాస్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జి రవీందర్‌లు ఉన్నారు.

## కాంగ్రెస్‌లోకి బడెంపల్లి మాజీ సర్పంచ్ కవితా శ్రీనివాస్ రెడ్డి



దోమ మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 22)ః దోమ మండల పరిధిలో బడెంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కవితా శ్రీనివాస్ రెడ్డి ని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి సోమవారం నాడు బడేంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, బడెంపల్లి సీనియర్ నాయకులు రాజు, రాఘువేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్,భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడేంపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లి సెక్రటరీకి షోకాజ్ నోటీసు

**హరితహారం నర్సరీ మొక్కల సంరక్షణలో లోపం**



కీసర,మేజర్,న్యూస్ (ఏప్రిల్, 22): హరితహారం నర్సరీల మొక్కలను సంరక్షిం చటంలో విఫలమైన కీసర మండలం తిమ్మాయిపల్లి పంచాయతీ కార్యదర్శికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కె.సాంబశివరావు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. సోమవారం ఆయన ఈ మేరకు పత్రికలకు ప్రకటన విడుదల చేస్తూ, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యధర్శులను, ఈ.జీ.ఎస్ సిబ్బందికి వివరణ కోరుతూ టి.ఏ నోటీస్ జారీ చేసినట్టు ఆయన వెల్లడించారు.

# పల్లెను తలచి... సేవలో తరించి

**● సొంత నిధులు రూ.30 లక్షలతో గ్రంథాలయం ఏర్పాటు**
**● సొంత గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటు అభినందనీయం**
**● ప్రొఫెసర్ కోదండరాం, ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ కె.శ్రీనివాస్**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22): జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా...పుట్టిన ఊరు, కన్నతల్లిని మరచిపోకూడదని, సొంత గ్రామంపై మమకారంతో వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని సంగాయిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం హన్మయ్య సొంత గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు. సంగాయిపల్లి గ్రామ పంచాయతీలో రిటైర్డ్ హెచ్‌ఎం హన్మయ్య తన తల్లిదండ్రులు శివమ్మ, అచ్చప్ప స్మారకార్థం రూ.30 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం, శివమ్మ విగ్రహాన్ని సోమవారం ప్రొఫెసర్ కోదండరాం, ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ కే.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రిటైర్డ్ హెచ్‌ఎం హన్మయ్య ఉద్యోగ విధి నిర్వాహణలో ఎన్నో సేవలు అందించి, పదవీ విరమణ అనంతరం సొంత గ్రామంలో ఆలయ నిర్మాణంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు తాజాగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. గ్రంథాలయాల్లో వయసుతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరూ జ్ఞానాన్ని పొందవచ్చు అన్నారు. గ్రంథాలయం ఏర్పాటుతో పాటు విద్యార్థులకు అవసరపడే పుస్తకాలు, వ్యవసా య పంటల సాగులో రైతులకు నూతన పద్ధతులపై అవగాహన కల్పించేందుకు పుస్తకాలు ఉంచడంతో ప్రతీ ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో గ్రంథాలయాలు ప్రజలను మేలుకోల్పే జాగృత జ్యోతులుగా, సామాజిక కేంద్రాలు, సాంఘిక ఉద్యమాలకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడ్డాయని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. అలాంటి గ్రంథాలయాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, భాస్కర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, టీవీవీ నాయకులు రవీందర్‌గౌడ్, సోమశేఖర్, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సంగాయిపల్లిలో నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం



మాట్లాడుతున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ కె.శ్రీనివాస్

సూర్య
మంగళవారం
23 ఏప్రిల్ 2024

## ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సంగమమ్ ఏప్రిల్ 24, 25వ తేదీలలో ద్వై వార్షిక వేడుకలు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): మాటూరి వెంకట సుబ్బారావు (ఎం వి ఎస్ ఆర్) ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 24,25వ తేదీలలో సంగమమ్ 2024 ద్వైవ్వ వార్షిక వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కనకదుర్గ తెలిపారు. సోమవారం నాడు ఆమె పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 24, 25వ తేదీలలో నిర్వహించే వేడుకలకు కళాశాల ఉత్సాహభరితంగా తయారు అవుతుందని సాంస్కృతిక ప్రదర్శనలు టాలెంట్ ఎగ్జిబిషన్లు సంగీత ప్రదర్శనలు సంతోషకరమైన సమ్మేళనాలు ఈ కార్యక్రమంలో ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులకు హాజరైన వారికి సుసంపన్నమైన అనుభవాన్ని అందిస్తాయని వారు తెలిపారు. ఈ సంఘమమ్ 2024 కన్వీనర్ గా డాక్టర్ శ్రీనివాస శర్మ కో కన్వీనర్ గా ప్రొఫెసర్ కె.వి.ఆర్.కె సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడతాయని కనకదుర్గ తెలిపారు. 24వ తేదీన ప్రారంభమయ్యే ఉదయం సెక్షన్ ఎం వి ఎస్ ఆర్ యొక్క విద్యార్థులలోని విభిన్న ప్రతిభను ప్రదర్శించే పెయింటింగ్ డ్రామా గానం సాహిత్యం తదితర విస్తృతమైన కలలు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం కార్యక్రమంలో భాగంగా అకాడమిక్ ఎక్సలెంట్ గుర్తించి అవార్డుల వేడుక జరుగుతుందని ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ మల్లవరపు బాలలత ఐఏఎస్, సి ఎస్ బి ఐ ఏ ఎస్ అకాడమీ అకాడమీ వ్యవస్థాపకురాలు హాజరవుతారని, అదే రోజు సాయంత్రం వార్షిక దినోత్సవం వేడుక సెలెస్టియాలో భాగంగా సంగీత ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంగీత కార్యక్రమానికి కార్తికేయ అవసరాల నాదప్రియ నేడదురివెండి తమ గాత్రంతో అలరించనున్నారని, రెండవ రోజు ఉదయం దేశీ డే ఉత్సవాలు జరగనున్నాయని అందులో భాగంగా విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే వివిధ వేషదారులతో అలరించనున్నారని తగనంతరం సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు సరదా కార్యకలాపాలు దాండియా నృత్య ప్రదర్శనతో పాటు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రివాయత్తు సాంప్రదాయ దినోత్సవం వేడుకలు ఉంటాయనితెలిపారు. సాయంత్రం రిథమ్ డీజే నైట్ యొక్క రిథమిక్ బీట్లతో అలరించనున్నారని బ్యాండు కాట్రిసియో యొక్క ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన వారికి మరపురాని అనుభూతిని అందించనున్నదని ఎం వి ఎస్ ఆర్ కళాశాల ఉత్సవాలలో పాల్గొనడానికి విద్యార్థులు వారి యొక్క కళాత్మక కార్యక్రమాలు జరుపుకోవడానికి అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ కనకదుర్గ తెలిపారు.

## ప్రారంభమైన అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22 )మండలంలోని ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గౌరారం గ్రామంలో సోమవారం నుండి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు కొనసాగుతున్నాయి. దేవాలయానికి సంబంధించి దేవాలయ ప్రతిష్ట, బింబ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. ఈనెల 22 సోమవారం భగవత్ అనుజ్ఞ, వాస్తు పూజ, గణపతి పూజ, అంకురారోపణం కార్యక్రమాలు నిర్వహించారు. 23న అరణీమథ నం, యాగశాల ప్రవేశం, 24న గర్త పూజ, రత్న వ్యాసం యంత్ర స్థాపన బింబస్థాపన ప్రథమ ఆరాధన తీర్థ ప్రసాద గోష్టి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ.. ఆకుతోట పల్లి గ్రామ ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ లు తెలిపారు.

## ఆర్థిక స్వావలంబనతో భవిష్యత్తుకు భరోసా

### - బంధన్ లైఫ్ ఎండీ, సీఈవో సతీశ్వర్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆర్థిక స్వావలంబనతో భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని బంధన్ లైఫ్ ఎండీ, సీఈవో సతీశ్వర్ బీ తెలిపారు. బంధన్ లైఫ్ ను గతంలో ఏగాన్ లైఫ్ ఇన్సూరెన్సా పిలిచేవారన్నారు. భారత్ కి ఉడాన్, బంధన్ సే అనే కొత్ర ట్యాగ్ లైన్, పెరుగుతున్న 'మొగ్గ' కొత్త లోగోతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. వేగవంతమైన వృద్ధికి స్థానం కల్పించిన సంస్థలు, వ్యక్తులు, కుటుంబాల ఆర్థిక ఆకాంక్షలు నెరవేర్చుకోవడానికి సహకరించనున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మా దృష్టి సెట్ చేయబడిందన్నారు. సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు. ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిన భారతదేశం ఆర్థిక విశ్వాసాన్ని సాక్షాత్కరిస్తుందన్నారు. '2047 నాటికి అందరికీ బీమా' కోసం ఐఆర్డీఏఐ విజన్ కింద బీమా రంగం వృద్ధికి సిద్ధంగా ఉందన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22)ః నేడు బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ వేయడంతో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్ధొలు శ్రీరాములు ఆద్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు హజరై విజయవంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె.రామక్రిష్ణ రెడ్డి, మాజీ ఎంపిపి తలారి మల్లేష్, కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, బుద్ధొలు కావ్య శ్రీరాములు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగిల్‌విండో మాజీ చైర్మన్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): మాడ్గుల సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి గుండెపోటుకు గురై ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు సోమవారం ఆయన స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి , మాజీ ఎంపిపి సూధిన రాంరెడ్డి, మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, ఎంపిటిసి సభ్యురాలు పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై బొజ్జ మోహన్‌రెడ్డికి నవాళులర్పించినట్లు రేవంత్‌మత్రమండలి మండల అధ్యక్షులు జింకల భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండుగుల రాములు, లింగం తదితరులు పాల్గొన్నారని భాస్కర్ తెలిపారు.

## నాదర్గుల్ గ్రామపంచాయతీ స్థలం కబ్జాకు యత్నం





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): నాదర్గుల్ గ్రామ పంచాయతీ స్థలం కబ్జాకు ప్రయత్నిస్తున్నారని కార్పొరేషన్ లో కంప్లైంట్ చేసిన పలువురు గ్రామస్తులు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ గ్రామ పంచాయతీ స్థలాన్ని మాజీ సర్పంచ్ కుమారుడు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని, యెదేచ్ఛగా స్థలాన్ని ఆక్రమించుకొని భవన నిర్మాణం చేస్తున్నారని బడంగ్పేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు శంకర్, జన్నే వెంకటేష్ యాదవ్ తిరుపతిరెడ్డి సామ సుధాకర్ రెడ్డి ముధం వెంకట్రెడ్డి యాతం మహేందర్ యాదవ్ ఉట్టి శివకుమార్ కేరగారి శ్రీధర్ మరాఠీ నర్సింగ్ శ్రీశైలం యాదవ్ తదితరులు కలిసి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ సమాచారం తెలిసినా కూడా తెలియనట్లే వ్యవహరిస్తున్నారని వెంటనే నాదర్గుల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు కందాడి శ్రీరామ్ రెడ్డి స్పందించి, గ్రామస్తులను ఏకం చేసి ఈ ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని శ్రీరామ్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) ఃవిద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలన్ని మంచి పాఠశాలలో చేర్పించాలని వివేకానంద అంతర్జాతీయ పాఠశాల దిశానిర్దేశకుడు హరి తెలిపారు. సోమవారం చేవెళ్ల పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి పుస్కరిణి సమీపంలో ఆంజనేయస్వామి దేవాలయం చౌరస్తాలో పబ్లిక్ అవేర్‌నెస్ సెమినార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు రైతు సమాజానికి ఎందుకు వెన్నెముకలాంటి, ఒక మంచి పాఠశాలని ఎన్నుకోవడం ఎలా, వేసవికాలంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేణుకుమార్, మేనేజర్ నరేష్, అధ్యాపకులు వేణుగోపాల్, అధ్యాపక బృందం వెంకట్, రుషి, నూర్జహన్ తదితరులు ఉన్నారు.

## సుల్తాన్‌పల్లిలో అధికంగా భూమిని కబ్జా చేసుకుంటున్నారు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లి గ్రామ రెవెన్యూలో పరిధిలోని 232 ఎకరాల కంచె భూమి వున్నది, ఈ భూమిలో గత కొంత కాలంగా సర్వే నెంబరు 122 నుండి 126, 143, నుండి 150, 152బై(ఎ), 152బై(బి), 153, 154లలో గల భూమిని కొంత మంది వ్యక్తులు ఈ భూమి తమదేనని పాసుపుస్తకాలు వచ్చాయని చదును చేస్తున్నారు. వారు హైకోర్టు నుండి 186.18 ఎకరాలకు సంబందించిన ఆర్డరు ప్రతిని చూపిస్తున్నారు, కానీ... ధరణి ప్రకారం పైన తెలిపిన సర్వే నెంర్లలో గల భూమి 232 ఎకరాల భవ్రమిని పూర్తిగా వారు తమ అదీనంలోనికి తీసుకుని కబ్జా చేసుకుంటున్నారు. ఈ విషయంపై సుల్తాన్పల్లి గ్రామస్తులు హైకోర్టు ఇచ్చిన ఆర్డరు ప్రకారమే 182.18 ఎకరాలు మాత్రమే వారు తీసుకుని మిగతా భూమిని మాత్రం సుల్తాన్పల్లి గ్రామస్తులకు వదిలివేయాలని శంషాబాద్ తహసీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. మాకు సంబందించిన భూమిని మకే ఇప్పించాల అన్యాయంగా మాభూమిని కబ్జాచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని... సుల్తాన్‌పల్లి గ్రామ రైతులు శంషాబాద్ తహసీల్దార్‌కి కార్యాలయంలో పిర్యాదులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వీరచారి, నవీన్‌కుమార్, కశ్యప్ కుమార్ తదితరులు వున్నారు.

## భీమా లేని జీవితం బ్రేకులు లేని వాహనం వంటిది

### భారతీయభీమా సంస్థ ప్రతినిధి వెంకటరమణారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 22): భీమా ఉంటే ప్రతి కుటుంబానికి ధీమా అని భీమా లేని జీవితం బ్రేకులు లేని వాహనం వంటిదని భారతీయ భీమా సంస్థ ప్రతినిధి వెంకటరమణారెడ్డి అన్నారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన మల్లేపల్లి సదానందం తండ్రి సామయ్య 2023 సంవత్సరంలో అకాల మరణం పొందారు. కుటుంబ భద్రత కోసం వారు ముందు చూపుతో పొదుపు మరియు భారతీయ భీమా సంస్థ ద్వారా నాలుగు పాలసీలు చేశారు. మరణించిన సంవత్సరంలోపే పాలసీ దారుని బెనిఫిట్స్ వచ్చింది. అట్టి పత్రాలను సోమవారం కుటుంబానికి ఎల్ఐసీ ప్రతినిధి, ఎజెంట్ మనోహర్‌లు కలిసి అందజేశారు. పాలసీ దారుని కుటుంబ సభ్యులు ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అన్ని వృత్తులకన్న ఉపాధ్యా వృత్తి ఎంతో ఉన్నతమైనది

## – పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



గౌరి శంకర్‌ను సన్మానిస్తున్న చైర్మన్, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 22) : అని వృత్తులకన్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరి శంకర్ పదవి విరమణ కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిధిగా మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని ప్రధానోపాధ్యాయుడు గౌరి శంకర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను దాతల సహకారంతో విద్యార్థులకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్య అందించే విధంగా గౌరి శంకర్ చేసిన కృషి మరువలేనిదని గుర్తు చేశారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయుడు ప్రతి పాఠశాలకు ఉన్నప్పుడే కార్పోరేట్ పాఠశాలలకు దీటు ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. నేటి బాలలను రేపటి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వీ రవీందర్ గౌడ్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, జితేందర్ నాయక్, కేఎం రెడ్డి, అక్రమ్ అలీ, రంజిత్ నాయక్, నల్లవెల్లి మురళి, లక్ష్మణ్ యాదవ్, తిలక్ నాయక్, బాలగోని శ్రీధార్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర 108 సిబ్బంది చిత్రం రవికి ఉత్తమ ప్రతిభా అవార్డ్

## తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కీసర 108 సిబ్బంది



కీసర,మేజర్ న్యూస్: కీసర 108 అంబులెన్స్ సిబ్బంది, ఈ.ఏం. టీ చిత్రం రవిలకు రాష్ట్రా స్థాయిలో ఉత్తమ ప్రతిభ అవార్డు దక్కింది. స్టేట్ లెవెల్ బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్ ను ఈ. ఏమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ రాష్ట్ర డైరక్టర్ వెంకటేషం మరియు స్టేట్ హెడ్ ఖలీద్ చేతుల మీదుగా మేడ్చల్ జిల్లా 108 కార్యాలయంలో ఉత్తమ అవార్డు రాష్ట్రా అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కీసర,108 సిబ్బందిని వారు ప్రత్యేకంగా అభినందించారు. కీసర 108 అంబులెన్స్ సేవలు రాష్ట్రా స్థాయిలో గుర్తింపు పొందారని ప్రధానంగా ఈ. ఎం.టి చిత్రం రవి ఎన్నో క్రిటికల్ కేసులను పరిష్కరించారని కొనియాడారు. మేడ్చల్ కండ్లకోయలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్ లెవెల్ బెస్ట్ పర్ఫామెన్స్ ప్రశంస పత్రాన్ని, మరియు క్యాష్ అవార్డ్ లను వారికి అందజేశారు. ఈ సందర్భం గా ఈ. ఏమ్. టీ రవి మాట్లాడుతూ తాను చేసిన సేవలకు గుర్తింపుగా, స్టేట్ లెవెల్ లో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్ అందించి నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. చేసిన సేవకి తగిన ప్రతిఫలం దక్కిందని ఇక ముందు కూడా ఇదే ప్రోత్సహంతో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తానని తెలియజేశారు. అవసరమైన చోట నా సేవలను అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షత- గాత్రులకు, పురిటి నొప్పుల ఉన్న గర్భిణీలకు, ఇలా ప్రతి ఒక్కరికీ నాకు ఉన్న నైపుణ్యంతో సేవలను అత్యవసర పరిస్థితుల్లో అందిస్తు అందుబాటులో ఉంటానని అన్నారు. కీసర 108 అంబులెన్స్ ద్వార అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎందరికో అంబులెన్స్ లోనే అత్యవసర వైద్యము చేసీ వారి ప్రాణాలను, కాపాడినందుకు తనుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. తనపై నమ్మకంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు సేవ అవకాశం కల్పించిన సంస్థ స్టేట్ హెడ్ ఖలీద్ కి, మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.




# విద్యా రంగంలో విశిష్ట సేవలకు గాను డాక్టర్ మహిపతి శ్రీనివాస్ రావుకు ఎక్సెలెన్స్ అవార్డు

ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 22):మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ లో సహాయ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మహిపతి శ్రీనివాస్ రావు విద్యా పరిశోధన రంగంలో చేసిన విశేష కృషికి గాను జాతీయ స్థాయిలో భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి, వి, జి, డి, ప్రసాద్ రెడ్డి, ఏఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్, బ్రెన్ ఈ విజన్ సిఈఓ డాక్టర్ గణేష్ నాగ్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ మేరకు అనురాగ్ యూనివర్సిటీ సిఈఓ ఎస్. నీలిమ, రిజిస్ట్రార్ బాలాజీ ఉట్లా, డీన్స్, హెచ్ఓడిలు డాక్టర్ మహిపతి శ్రీనివాస్ రావును అభినందించారు. ఈ సందర్భంగా మహిపతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విద్యారంగంలో పరిశోధనాత్మకంగా చేపట్టిన నూతన ఆవిష్కరణలకు గాను ఎక్సెలెన్స్ అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవార్డు విద్యారంగంలో మరింత ముందుకు సాగడానికి ప్రోత్సహ కరంగా నిలిచిందని



గుర్తు చేశారు. ఈ అవార్డు రావడానికి అనుక్షణం సహకరించి ముందుకు నడిపించిన వారితోపాటు, సేవలు గుర్తించి అవార్డు అందించిన వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ నవ్ కంపెనీ డైరెక్టర్ భాస్కర్ గంధ వాణి, చితో హెల్త్ కేర్ సిఈఓ ఎస్వీ కృష్ణ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22)ః
తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప ఆధ్వర్యంలో తాండూరు మండల పరిధిలోని చిట్టి ఘనపూర్ గ్రామానికి చెందిన బిటిఆర్ఎస్ పార్టీ ప్రభాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మంజుల వెంకటయ్య గౌడ్‌లతోపాటు గ్రామానికి చెందిన యువకులు పెద్దలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పటేల్ విజయ్ కుమార్, ఉత్తం చంద్ రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 22) :
ఇంట్లో ఎవరు లేని సమయంలో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన వివరాల ప్రకారం...ఇస్మాయిల్ ఖాన్ గూడలో నివాసం ఉంటున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి బేతి రమేష్(40) గత రెండు సంవత్సరాలుగా మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. అతనికి భార్య స్వాతి, కుమార్తె ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలసి భార్య, కుమార్తె యాదాద్రి జిల్లా బీబీనగర్ లోని జల వీహార్ పార్క్‌కు వెళ్లారు. రాత్రి 8.30 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చి చూడగా రమేష్ తాడుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించాడు. మానసిక ఆరోగ్య సమస్య కారణగానే ఆత్మహత్య చేసుకున్నాడని, ఇందులో ఎలాంటి అనుమానాలు లేనవి భార్య ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# బస్ డ్రైవర్‌పై దాడి

- ధర్నా చేపట్టిన ప్రైవేట్ ఆర్టీసీ బస్ డ్రైవర్లు
- దాడి చేసిన వ్యకిపై కేసు నమోదు చేసిన పోలీసులు



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 22)ః బస్ డ్రైవర్ పై ప్రయాణికుడు దాడి చేసిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం వికారాబాద్ బస్టాండ్‌లో చోటుచేసుకుంది. ఈ దాడిని నీరసిస్తూ వికారాబాద్ ప్రైవేట్ ఆర్టీసీ బస్ డ్రైవర్లు సోమవారం ఉదయం ఎన్నేపల్లి చౌరస్తా దగ్గర బస్సులను ఆపి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు మాట్లాడుతూ... ఆదివారం మధ్యాహ్నం బస్సులు నిలిపి వికారాబాద్ బస్టాండ్ లోని బస్సులో డ్రైవర్, కండక్టర్లు భోజనం చేస్తున్నారన్నారు. ఆ సమయంలో వికారాబాద్ మున్సిపల్ గంగారం కు చెందిన నవాజ్ అనే వ్యక్తి తన భార్యను బస్ ఎక్కించేందుకు వచ్చారని, భోజనం చేశాక బస్సును ట్రక్ పై పెట్టాక ఎక్కాలని బస్ డ్రైవర్ రాములు, కండక్టర్ సూచించారు. నవాజ్ త్వరగా వెళ్లాలని ఎంత సేపు తింటారంటూ గొడవకు దిగి కొట్టినట్లు బస్ డ్రైవర్లు తెలిపారు. దాడికి దిగిన నవాజ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డ్రైవర్లు డిమాండ్ చేస్తూ వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తి నవాజ్ పై కేసు నమోదు చేసినట్లు వికారాబాద్ సిఐ నాగరాజు తెలిపారు. 100 కి కాల్ చేసి సమాచారం అందిస్తే పోలీసులు అందుబాటులోకి వస్తారన్నారు. పోలీసుల హామీ మేరకు ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు ధర్నా విరమించి బస్సులను ముందుకు నడిపించారు.



# రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజాసేవలపై కుట్రలు

## ఔషపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 22):మండలంలోని ఔష పూర్ గ్రామంలో వైయస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలోని కుండ లను ధ్వంసం చేయడం పట్ల ఆ గ్రామ మాజీ సర్పంచ్, వైయస్సార్ ట్రస్టు సభ్యులు ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక ట్రస్టు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై కుట్రలు చేస్తున్నారని, ప్రజల దాహాన్ని తీర్చే చలివేంద్రమును ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిసారి చలివేంద్రంలోని కుండలను కొందరు దుండగులు ధ్వంసం చేస్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలకు అందుబాటులోనే ఉండి, ప్రజాసేవలోనే ఉంటామని ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డిఅన్నారు.

# ప్రమాదకరమైన సెల్ టవర్ ఏర్పాటుని నిలిపివేయండి

## నాగారం మున్సిపల్ కమిషనర్‌కి పిర్యాదు చేసిన ఈస్ట్ గాంధీ నగర్ వాసులు



కీసర,మేజర్ న్యూస్:నాగారం మున్సిపల్ పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ఏర్పాట్లను నిలిపివేయాలని కాలనీ వాసులు కమిషనర్‌కి పిర్యాదు చేశారు. ఈస్ట్ గాంధీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసిసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ శ్రీ మాధిరెడ్డి వెంకటరెడ్డితో కలసి నాగారం మునిసిపల్ కమిషనర్ రాజేందర్ కుమార్ కు లేఖను అందజేశారు. గాంధీ నగర్ రోడ్ నెంబర్ 2లో సిద్ధి రెసిడెన్సీ ఎదురుగా బిల్డింగ్ పై నిర్మిస్తున్న సెల్ ఫోన్ నెట్ వర్క్ టవర్ పనులు ఆపాలని, ఇక ఇక్కడ పెట్టకుండా నిలువరించాలని కోరారు. కాలనీలలో సెల్ ఫోన్ నెట్ వర్క్ టవర్లు పెట్టడం వల్ల వాటి నుండి విడుదల అయ్యే అతి బలమైన విద్యుదయస్కాంత తరంగాలు, రేడియో ఫ్రీక్వెన్సీ తరంగాల వలన ప్రజలకు బ్రెయిన్ ట్యూమర్, క్యాన్సర్, చర్మ వ్యాధులు, పిల్లలు పుట్టక పోవటం వంటి అనారోగ్యసమస్యలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమైకమిషనర్ సైతం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కొ–ఆప్షన్ మెంబర్ షేక్ షఫిక్, మాజీ వార్డ్ మెంబర్ సత్యం సాగర్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. కిస్టారెడ్డి, జనరల్ సెక్రటరీ వంకోజు శ్రవణ్ కుమార్, సభ్యులు కే వెంకటరమణ, ఖాజాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- రైతుల నుండి ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సివిల్ సప్లయ్ కమిషనర్ అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 22)ః యాసంగి సీజన్‌లో రైతుల నుండి ధాన్యాన్ని సేకరించేందుకు కొనుగోలుకేంద్రాలు అన్ని సిద్ధంగా ఉన్నట్లు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారము సాయంత్రం సివిల్ సప్లయ్ కమిషనర్ ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయ్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లా లో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారము లోనే ప్రారంభించడం జరిగిందని, జిల్లా మొత్తం 1,19,350 అంచనా ప్రకారం మెట్రిక్ దాన్యం వస్తుందని తెలిపారు. ఇట్టి ధాన్యాన్నికొనుగోలు చేయుటకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే వరి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు చెల్లించి దాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయుటకు సిద్దంగా ఉన్నామని, అందరు రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఎట్టి పరిస్తితిలో మధ్య దళారీలను ఆశ్రయినీచవద్దని ఆయన కోరారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం టెంట్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఆర్ఎంపిలు పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పల్వాన్ కుమార్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 22)ః జిల్లాలోని ఆర్ఎంపి, పిఎంపిలు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడద ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పల్వాన్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆర్ఎంపి, పిఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, పరిమితికి మించి వైద్యం చేయకూడదని, వారు వైద్యం అందిస్తున్న కేంద్రంపై ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ఉండాలన్నారు. ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో పడకలు ఉండకూడదని మరియు ఎలాంటి శాంపిల్ మందులు, యాంటిబయోటిక్స్ వినియోగించ కూడదని తెలిపారు. ఆయుష్ వైద్యులు కూడా అల్లోఫతి వైద్యం చేయరాదని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే క్లినికల్ స్థాపన యాక్ట్ -2010 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంబిబిఎస్ మరియు అంత కంటే పై స్థాయి డిగ్రీ ఉన్న వారు మాత్రమే అల్లోఫతి వైద్యం చేయాలని తెలిపారు. అల్లోఫతి వైద్యం చేయుటకు అర్హత కలిగిన వైద్యులు తప్పనిసరిగా జిల్లా వైద్య - ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే ప్రాక్టీస్ చేయాల ని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డైగ్నోస్టిక్ సెంటర్‌లు, క్లినికల్ స్థాపన యాక్ట్ -2010 ప్రకారం ఖచ్చితంగా రిజిస్టర్ చేసుకోవాలని మరియు స్కానింగ్ సెంటర్ ల నిర్వాహకులు, గైనకాలజిస్ట్, పిసి,పిఎన్‌డిటి, ఎంటిపి యాక్టు ల ప్రకారం జిల్లా వైద్య - ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే ప్రాక్టీస్ చేయాలని లేని యెడల పైచట్టాల నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రి పని వేళలలో ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తున్నట్లయితే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ఆసుపత్రులు ఫైర్ సేఫ్ట్ మెసర్,మరియు బయో కెమికల్ వేస్టేజ్ మేనేజ్‌మెంట్ మెసర్ తప్పక కలిగి ఉండాలని, ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కు మరియు వారి సహాయకులకు స్పష్టంగా కనిపించే విదంగా ఆసుపత్రిలో అందించే సేవలు వాటి రెట్ల వివరాలు డిస్ప్లే చేయాలని తెలిపారు.

# బస్సు డ్రైవరు నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం బలి





శంషాబాద్, మేజన్యూస్ (ఏప్రిల్ 22) : స్కూల్ బస్సు డ్రైవరు నిర్ళక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం బలైంది. శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామంలో నిన్న సోమవారం మధ్యాణం 1:45 గంటల ప్రాంతలంలో అదే గ్రామానికి చెందిన ధారా కిష్టయ్య తండ్రి నర్సింహా వ్యక్తి శంషాబాద్ నుండి షాబాద్ వైపు వెళ్లే రోడ్డును దాటుతుండగా... అదే సమయంలో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌కి చెందిన ఏపీ23వై9593 నెంబరు గల బస్సు వస్తుంది డ్రైవరు నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా మందు చూడకుండా నడుపుతు ధార కిష్టయ్యను డీ కొట్టాడు దాంతో కిష్టయ్య రోడ్డుపై పడిపోయి తలకు కాళ్లకు తీవ్రంగా గాయాలు జరుగడంతో వెంటనే అతన్ని శంషాబాద్‌లోని సన్‌రైస్ ఆస్పత్రికి తరలించారు అక్కడ డాక్టర్లు ధారా కిష్టయ్యను పరీక్షించి తను మరణించాడని ప్రకటించడంతో ధారా కిష్టయ్య కుమారుడు పోలీస్టేషనుకు వెళ్లి బ్రిలియంట్ స్కూల్ బస్సు డ్రైవరుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# ఘనంగా ఇంద్రారెడ్డి 24 వ వర్ధంతి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22): ప్రజా నాయకులు మాజీ మంత్రి స్వర్గీయ పట్టోళ్ళ ఇంద్రారెడ్డి 24 వ వర్ధంతిని పురస్కరించుకుని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం గుడి మల్కాపూర్ పూల మార్కెట్ వద్ద ఇంద్రన్న విగ్రహానికి మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. కార్యక్రమంలో బి.మహిపాల్ రెడ్డి,కేజీఎన్ మహమూద్, కె.మధుసూధన్‌రెడ్డి, పాండు, జనార్ధన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, లింగారెడ్డి, రవీందర్ గౌడ్ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తాళం మరిచారు, దొంగలు పడ్డారు

## బంగారు, వెండి ఆభరణాల అపహరణ

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 22) : ఇంటికి తాళం వేయటం మరిచి పడుకున్న ఓ ఇంట్లో గుర్తు తెలియని దొంగలు పడి బంగారు, వెండి అభరణాలు దోచుకు పోయిన ఘటణ పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన వివరాల ప్రకారం...ఇస్మాయిల్ ఖాన్ గూడ నవదుర్గ నగర్ కాలనీ ఫేస్-2లో నివాసం ఉంటున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి మేర్లు రంజిత్(31) ఈ నెల 20న రాత్రి కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేసిన తరువాత డూప్లెక్ ఇంటిపై ఉన్న పెంట్ హౌస్ డోర్‌కు తాళం వేయకుండా నిద్రించారు. ఉదయం చూసేసరికి మరో బెడ్ రూంలోని బీరువా తెరిచి ఉంది. అందులో ఉన్న 4.5 తులాల బంగారు నగలు కనిపించలేదు. నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పెంట్ హౌస్ తలుపులు తొలగించి ఇంట్లోకి ప్రవేశంచారని, టేబుల్ డ్రాలో ఉన్న తాళంతో బీరువాలో ఉన్న బంగారు నగలు తీసుకెళ్లారని బాధితుడు ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. వీరి ఇంటి పక్కన నివాసం ఉంటున్న విశ్వనాథ్ ఇంట్లోకి దొంగలు ప్రవేశించి బీరువాలో ఉన్న 10 తులాలు వెండి వస్తులు చోరి చేశారని ఆ ఇంటి పై నుండి తమ ఇంట్లోకి ప్రవేశించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పట్నం సునీత మహేందర్ రెడ్డి



షామిర్ పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్,22):మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్‌దాఖలు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్‌పత్రాలను కలెక్టర్ గౌతం కు అందజేశారు. ఆమెతోపాటు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్ లు నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గురుకులాలకు నవీన ఆదర్శ విద్యార్థుల ఎంపిక







గురుకుల పాఠశాలలకు ఎంపికైన నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 22): ప్రభుత్వం ప్రకటించిన గురుకుల పాఠశాలల ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హై స్కూల్‌లో చదువుతున్న 4వ తరగతి విద్యార్థులు కే.విష్ణువర్ధన్, లక్ష్మణ్ రాథోడ్, ఎస్.అక్షర ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో గురుకులాలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు అభినందించారు.

# సూర్య పత్రిక వార్తకు స్పందన...

## పరిశుభ్రంగా మారుతున్న మీర్పేట్ మున్సిపల్ రహదారులు



గతంలో చెత్తతో నిండిన రహదారి.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 22): ఈనెల 20వ తేదీన సూర్య దినపత్రికలో చెత్త మయంగా మారిన మీర్పేట్ మున్సిపల్ రహదారులని మన పత్రిక ప్రచురించిన వార్తకు మునిసిపల్ అధికారులు స్పందించి రహదారులను పరిశుభ్రం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూర్య పత్రికలో ఈ వార్త రావడంతో మునిసిపల్ కమిషనర్ శానిటేషన్ సిబ్బంది మునిసిపాలిటీ పారి శుధ్య సిబ్బంది అంతా సోమవారం రహదారుల పైకి వచ్చి ఎక్కడ చెత్త కనిపించిన ఆ చెత్తను సేకరించి వాహనాలలో తరలించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి భవిష్యత్తులో కొనసాగాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ఇంకా మెయిన్ రోడ్డు మాస్టర్ మైండ్ స్కూల్ వెళ్లి రహదారిలో చెత్తను తీసివేయలేకపోయారు. ప్రజలందరూ రైతు బజార్ కూరగాయల మార్కెట్ దగ్గర మాస్టర్ మైండ్ స్కూల్ రహదారి పక్కన చెత్తను డై బై డే శుభ్రపరచడంలో సిబ్బంది సహకరించాలని పలువురు కోరుకున్నారు. ఈ సందర్భంగా వార్తలు ప్రచురించిన సూర్య దినపత్రికకి తమ కృతజ్ఞతలు తెలిపారు.



ఆ కథనానికి స్పందించి రహదారిని సోమవారం పరిశుభ్రపరచిన సిబ్బంది.

## ఛెలాపురాలో బేసిక్ ఇండక్షన శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డి.జి.పి. అభిలాష బిస్త్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలోని సైబరాబాద్, రాచకొండ, నిజామాబాద్,నల్గొండ,సిద్దిపేట్‌కు చెందిన ఎస్.సి.టి.పి.సి.లు 297 మంది ఏ.ఆర్. మహిళ లకు పాతనగరంలోని ఛెలాపురా ఎం.బి.ఏల్.సి. కేంద్రంలో 9 నెలలకోసం జరుగుతున్న "బేసిక్ః ఇండక్షన్ శిక్షణ కేంద్రాన్ని టి.ఎస్.పి.ఏ. డైరెక్టర్ ఎఫ్.ఏ.సి. ట్రైనింగ్ ఐ.జి. అడిషనల్ డి.జి.పి. అభిలాష బిస్త్ సోమవారం సందర్శించారు. కేంద్రం ప్రిన్సిపాల్ ఎం. బాపూరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కార్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ కమీషనర్ వి. సత్యనారాయణకూడ పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ డిజిపి అభిలాష బిస్త్ రిక్రూట్ ఎస్‌సిటిపిసిలనుద్దేశించి మాట్లాడుతూ లక్షలాది మంది అభ్యర్థుల మధ్య పోటీపడి మీరందరు చాలా కష్టపడి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగంను సంపాదించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఏంపికైన మీరందరు 9వారాలపాటు ప్రత్యేక శిక్షణకు ఏలాంటి ఆటంకం కలుగకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భవిష్యత్తులోకూడ మీరు చేయబోయే దాదాపు 35 సంవత్సరాల సర్వీసు కాలంలో ప్రజల ఆస్తులకు తగిన రక్షణ కల్పించడంతోపాటు సమాజంపై పూర్తి అవగాహనను పెంపొందించే విధంగా ప్రజల ఆస్తులను కాపాడాలన్నారు. విధి నిర్వహణలోఉన్న సవాళ్ళను ఏలా ఏదుర్కోవాలో మంచి సూచనలు,అంతర్గతంగా ఏదురయ్యే సమస్యలను ఏదుర్కోడానికి,శాంతిని కొనసాగించడానికి మనమందరం శాయశక్తులా వృత్తి ధర్మాన్ని పాటించాలని ఆమె కోరారు. శాఖ సమయ పాలన,క్రమశిక్షణ ట్రైనింగ్ సమయంలో పాటించాల్సి ఉంటుందని, మీరందరు ఉద్యోగంలోకూడ అలవర్చుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యం ఈ శిక్షణ అని,24 గంటలు ప్రజల ధన,మాన ,ప్రాణ ఆస్తుల రక్షణకోసం శాయక్తుల కృషి చేయడానికికూడ ఇలాంటి సమయ పాలను ఎంతో సహకరిస్తుందన్నారు. మీరు వృత్తి ధర్మాన్ని,క్రమ శిక్షణతో, సమయ పాలనను పాటిస్తూ,కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తిస్తూ ఇటు పోలీసు శాఖకు,తల్లిదండ్రులకు చక్కటి పేరును తీసుకురావాలన్నారు. శారీరక ధృఢత్వం,మానసిక శక్తికోసం ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,అందుకోసం ప్రత్యేకంగా జిమ్,లైబ్రరీలను కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెలాపురా ప్రిన్సిపాల్, అడ్మిన్ డి.సి.పి. ఎం. బాపూరావు, మాజీ ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, అడిషనల్ డి.సి.పి.లు, మద్దిపాటి శ్రీనివాస్,భాస్కర్‌రావు, ఏ.సి.పి.లు, రావే శంకర్, యాకుబ్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## బి.జె.పి. అభ్యర్థిగా తాను గెలిస్తే,పాత నగరంలో మజ్లీస్ సాగించిన అక్రమాలపై ప్రత్యేక దృష్టి : కె. మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మజ్లీస్ పార్టీ ప్రతిసారి జరిగే లోక్‌సభ ఏన్నికల్లో పాత నగరంలో విచ్చలవిడిగా రిగ్గింగ్‌కు పాల్పడడం,పోలింగ్ కేంద్రాల్లోకివెళ్ళి నకిలీ ఓట్లను వేసి ఏన్నికల్లో గెలిచి,పాత నగరంలో భూకబ్జాలకు,వక్ఫ్ బోర్డు,శ్మశాన వాటిక స్థలాను దర్జాగా కబ్జా చేస్తుందని,మజ్లీస్ పార్టీ ఆరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే వచ్చే లోక్‌సభ ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బి.జె.పి. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత కోరారు. సోమవారం యాకుత్‌పురా నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మజ్లీస్ పార్టీకి పాత బస్తీలో తనకు స్థానిక ప్రజలనుంచి వస్తున్న ఆదరణనుచూసి ఓర్వలేక తనమీద లేనిపోని వ్యాఖ్యలు చేస్తున్నారని,వచ్చే ఏన్నికల్లో మజ్లీస్ పార్టీకి ఓటమి తప్పదని ఆమె జోస్యం పలికారు. పాత బస్తీలో దొంగ ఓట్ల ఏరివేత,పోలింగ్ కేంద్రాలవద్ద రిగ్గింగ్‌ను అడ్డుకోడానికి రాష్ట్ర ఏన్నికల కమీషన్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తే, తప్పకుండా భాగ్యనగర్‌లో బి.జె.పి. జెండా ఏగరడం ఖాయమన్నారు.

## డాక్టరేట్‌ను అందుకున్న సిసిఎస్ ఏసిపి. కెఎం. కిరణ్‌కుమార్‌ను సత్కరించిన కరస్పాండెంట్ ప్రభాకరాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని సి.సి.ఎస్. విభాగంలోని ఈ.ఓ.డబ్ల్యు-5 ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ ఇటీవలే డాక్టరేట్‌ను అందుకున్న నేపథ్యంలో సోమవారం శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్ కరస్పాండెంట్ ,రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకరాచారి,తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి ఎస్.ఎన్.రెడ్డి,పోలీస్ నిఘా దినపత్రిక ఏడిటర్ కేమోజు శ్రీనివాస్,అసిస్టెంట్ ఏడిటర్ ఎం. రాంమోహన్‌లుకల్సి ప్రత్యేకంగా ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌కు శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రభాకరాచారి మాట్లాడుతూ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ సామాజీక సేవలను అందించడంలో ఏప్పటికి ముందుంటున్న ఆపద్భంధువుఅని ఆయన చెప్పారు. కిరణ్‌కుమార్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించియే ఆయనకు డాక్టరేట్‌తో ఘనంగా సత్కరించిందని ఆయన గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కిరణ్‌కుమార్‌లాంటి వ్యక్తి అటు తనకు అప్పగించిన విధులతోపాటు మరోవైపు సామాజీక సేవా కార్యక్రమాల్లోకూడ తానుసైతం సమాజాభివృద్ధికే అంటూ ముందుకు సాగడం ఎంతో అభినందనీయమన్నారు.

## జనసంద్రమైన కంటోన్మెంట్ నియోజకవర్గ మహిళా సమ్మేళనం - నివేదిత సాయన్న



డిప్యూటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ప్రతీ గడప నుండి తరలి వచ్చిన అక్కా చెల్లెళ్ళు. దివంతగత సాయన్న కూతురు నివేదిత కు మద్దతుగా నిలిచిన కంటోన్మెంట్ మహిళా లోకం. మీ గెలుపే కోరుకుంటుంది మన కంటోన్మెంట్ జనమంతా అంటూ దద్దరిల్లిన సభా ప్రాంగణం. కంటోన్మెంట్ ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సాగిన ఈ సభలో ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి వర్యులు మల్లారెడ్డి గారు, మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, బోర్డు మెంబర్లు,



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు హైదర్‌షాకోట్ ప్రాంతానికి చెందిన యువ నాయకుడు సుర్జిత్ డిప్యూటీ మేయర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ దర్గా ఖలీజ్‌ఖాన్ చౌరస్తాలో తెలంగాణ టైగర్ మాజీ హోంమంత్రి పి.ఇంద్రారెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్వర్గీయ ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్‌రెడ్డి, బీజేఎంసీ కో ఆప్షన్ సభ్యుడు టి.మలాకీరత్నం, డాక్టర్ నవాబ్ ముంతాజ్, బషీర్, సత్తయ్య, ఆంజనేయులు, ఎస్.రాజు, అన్వర్‌బేగ్, సాదత్ బేగ్, సామ్యుల్ రాజు, ప్రశాంత్‌రాజ్, మహిళా సంఘం పెద్దలు,ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి స్వర్గీయ పటోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మణికొండ చైర్మెన్ కస్తూరట నరేందర్, బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, హిమాయత్‌సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మలాకీరత్నం, డాక్టర్ నవాజ్ ముంతాజ్, కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు షానవాజ్‌లు పాల్గొన్నారు.





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ శాఖ చైర్మెన్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన 11 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకున్నారు. కార్పోరేషన్‌కు చెందిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, నిఖిలా సంగారెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, అనిత వెంకటేష్ ముదిరాజ్, ఆసియా ఖాజా, తలారి చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, షాపురం శ్రీనాథ్‌రెడ్డిలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 22) :

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ వేయనున్న నేపథ్యంలో గండిపేట్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని గండిపేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామేశ్వం నర్సింహ్మ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.